ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

కల్లూరు, డిసెంబర్ 14 : పుల్లయ్యబంజరు గ్రామంలో మల్లిక గ్రామసమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్‌డీఏ ప్రాజెక్టు మేనేజర్ బానోతు దర్గయ్య గురువారం పరిశీలించారు. సమాఖ్య సభ్యులతో మాట్లాడుతూ రైతులకు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. కొర్లగూడెంలో స్వర్ణభారతి గ్రామసమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకటరామారావు, సీసీలు పాల్గొన్నారు.

ఎన్నెస్పీ కాలువ వద్ద బోల్తాపడిన ధాన్యం ట్రాక్టర్

కల్లూరు, డిసెంబర్ 14 : లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ రైతు తన పొలంలోని ధాన్యంను గురువారం ఉదయం ట్రాక్టర్‌పై వేసుకుని ఎన్నెస్పీ కాలువకట్టపై వస్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ ట్రక్కు కాలువలో పడింది. ధాన్యం మొత్తం నీళ్లలో పడిపోవడంతో రైతు లబోదిబోమన్నాడు. గ్రామస్తుల సహాయంతో అందిన ధాన్యం తోడుకుని వచ్చాడు. సుమారు 20 బస్తాల ధాన్యం నీటిపాలు కావడంతో రూ.50 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 14 : సత్తుపల్లి మండలంలో పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సీఐ మోహన్ బాబు హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయం వస్తుండడంతో గ్రామాల్లో పేకాట, కోడిపందాలు, బెట్టింగ్‌లు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే తమకు సమాచారం అందిస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

జేసీబీ, రెండు టిప్పర్లు సీజ్

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 14 : ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ, పట్టా భూముల్లో అక్రమంగా మట్టి తోలకాలు సాగిస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. కొమ్మేపల్లిలో గల సింగరేణి, రైతుల పట్టా భూముల్లో అనుమతులు లేకుండా మట్టి తోలకాలు సాగిస్తున్న క్రమంలో ఆర్ఐ జానిమియా ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ఓ జేసీబీ, రెండు టిప్పర్లను సీజ్ చేసి కేసునమోదు చేశారు.

అక్రమ గ్రావెల్ తవ్వకాల అడ్డగింపు

పెనుబల్లి, డిసెంబర్14 : లింగగూడెం రెవెన్యూ పరిధిలో విచ్చలవిడిగా అక్రమమట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వ్యక్తులను గురువారం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. లింగగూడెం సమీపంలో చిట్యాల బోడు 331 ప్రభుత్వ భూమిలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్న సంఘటనపై రెవెన్యూ సమాచారం మేరకు తహసీల్దార్ ప్రతాప్ ఆదేశాల మేరకు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రావెల్ నింపేందుకు సిద్ధంగా ఉన్న రెండు టిప్పర్లను జేసీబీను అదుపులోకి తీసుకొని ఎంఆర్‌ఓ కార్యాలయానికి తరలించారు.

'హామీలను అమలు చేయాలి'

కొణిజర్ల, డిసెంబర్14 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుబ్బగుర్తి గ్రామంలో రొంటె గంగన్న అధ్యక్షతన గురువారం నిర్వహించిన రైతుకూలీ సంఘం మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. నాయకులు ఆంగోతు భాషా, బానోత్ కిషన్, బంటు లచ్చన్న, ఇస్లావత్ కృష్ణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కంచర్లను సన్మానించిన సొసైటీ చైర్మన్

చుంచుపల్లి, డిసెంబర్ 14 : జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కంచర్ల చంద్రశేఖర్‌రావును కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు గురువారంమర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భూక్యా రాంబాబు, రెడ్డెం తులసీరెడ్డి, బత్తుల రమేశ్, లింగం సత్యనారాయణరెడ్డి, సాంబశివరావు, బోడా గణేశ్ పాల్గొన్నారు.

కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

జూలూరుపాడు, డిసెంబర్ 14 : నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేయాలని ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి షేక్ చాంద్‌పాషా ప్రభుత్వాన్ని గురువారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో రేషన్‌కార్డుల కోసం వందల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారని వారికి కొత్త రేషన్‌కార్డులను అందించాలన్నారు. చాలామందికి రేషన్‌కార్డులు లేక ప్రభుత్వ పథకాలు అందడంలేదని, అర్హులకు కార్డులను అందించాన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ తప్పనిసరి

రామవరం, డిసెంబర్ 14 : మంచి భవిష్యత్ కోసం విద్యార్థులు చక్కగా ప్రవర్తించాలని, క్రమశిక్షణతో దేనినైనా సాధించవచ్చని రామవరం క్లస్టర్ నోడల్ అధికారి ప్రభుదయాళ్ అన్నారు. గురువారం రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతుల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఎవరి భవిష్యత్తులకు వారే నిర్ణేతలని, పద్ధతి గల శిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి, మంత్రులను కలిసిన ఎమ్మెల్యే

భట్టివిక్రమార్క, పొంగులేటికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా రూరల్, డిసెంబర్ 14 : ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి, విద్యుత్‌శాఖ మంత్రిగా మల్లు భట్టివిక్రమార్క ప్రజాభవన్‌లో తొలిసారిగా ప్రవేశించిన సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సచివాలయంలో రెండో అంతస్తులో చాంబర్‌లో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు వైరా కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వైరాటౌన్, డిసెంబర్14 : సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ గురువారం హాజరయ్యారు. నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, పోలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్న టాస్క్‌ఫోర్స్

రఘునాథపల్లి, డిసెంబర్ 14 : నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తున్న ముఠా సభ్యులను టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అదుపులోకి తీసుకున్న సంఘటన కోమాల్ల టోల్‌గేట్ వద్ద గురువారం చోటు చేసుకున్నది. టాస్క్‌ఫోర్స్ సీఐ పులి రమేశ్ కథనం ప్రకారం.. కొత్తగూడెం జిల్లా చర్ల నుంచి హైదరాబాద్‌లోని బహదూర్‌పూర్‌కు మూడు డీసీఎంలో సుమారు 68 పశువులను తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు సీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు టోల్ గేట్ వద్ద తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పశువులను తరలిస్తున్న కొత్తగూడేనికి చెందిన కాళ్ల కృష్ణ, మంగపేటకు చెందిన గుండాటి చంటి, మొర్రె కిరణ్, ఏటూరునాగారానికి చెందిన తిపనపల్లి నరేందర్, ఎండీ ఇర్ఫాన్, భద్రాది కొత్తగూడెం పాల్వంచకు చెందిన గౌస్, కోదాడకు చెందిన బానోత్ మధును అదుపులోకి తీసుకొని, వారి నుంచి మూడు డీసీఎంలు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అక్రమంగా పశువుల ను తరలిస్తే సహించేది లేదని సీఐ రమేశ్ హెచ్చరించారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సీఐ పులి రమేశ్, రాంబాబు, ఎస్సైలు శరత్, లవకుమార్ పాల్గొన్నారు.

పశువులను తరలిస్తున్న వ్యక్తులను చూపుతున్న పోలీసులు

సీసీఐ లోనే రైతుకు గిట్టుబాటు ధర : వరంగల్ ఆర్‌జేడీఏ

సీసీఐలో పత్తి నాణ్యతను తనిఖీ చేస్తున్న అధికారులు

కారేపల్లి, డిసెంబర్ 14 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాల్లో రైతులు అమ్మిన పత్తిపంటకు గిట్టుబాటు ధర లభిస్తుందని వరంగల్ ఆర్‌జేడీఏ (రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్)ఈ.మల్లేశం అన్నారు. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకూడదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీడీ (రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్) ఏ.రాజు, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ ఎర్రి నరేశ్‌కుమార్, జిన్నింగ్ మిల్ యజమాని కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మదన్‌లాల్ పరామర్శ

వైరారూరల్, డిసెంబర్ 14 : గొల్లెనపాడు గ్రామంలో నల్లమోతు జానయ్య మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ అక్కడికి వెళ్లి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, మాదినేని దుర్గాప్రసాద్, కిలారు శ్రీనివాసరావు, మేడూరి రామారావు, మడుపల్లి నాగేశ్వరరావు, పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ, బుచ్చిరామారావు, మాదినేని లక్ష్మణ్, సాదం సాయి, ఉపేందర్, వెంకటనారాయణ, ప్రమోద్ పాల్గొన్నారు.

సొసైటీ డివిడెండ్ అందజేత

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 14 : సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఎస్‌అండ్‌పీసీ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యాలయంలో 2022-23 సంవత్సరానికి షేర్ క్యాపిటల్‌పై వచ్చే డివిడెండ్‌ని సెక్యూరిటీ జీఎం బీఆర్ దీక్షితులు, సీనియర్ సెక్యూరిటీ అధికారి జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో అందించారు. ముప్పాని సోమిరెడ్డి, నక్కా వెంకటరమణ, సొసైటీ అధ్యక్షుడు బందెల విజేందర్, రమేశ్, పాపట్ల నాగిరెడ్డి, మీసాల శ్రీనివాస్, లక్ష్మీనరసమ్మ, రేష్మ పాల్గొన్నారు.

అధ్యాపకుల ఘర్షణ

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 14: నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఇద్దరు అధ్యాపకుల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నది. ఓ మహిళా అధ్యాపకురాలు, ఓ అధ్యాపకుడి మధ్య జరిగిన వాగ్వాదంపై సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, వ్యక్తిగతంగా దూషణలు చేస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. సమస్యపరిష్కరిస్తామని సమాధానమిచ్చారు.

మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం

ఖమ్మం, డిసెంబర్ 14: ఖమ్మం నగరానికి చెందిన టూవీలర్ మెకానిక్ సోమవరపు రాము కుటుంబానికి బైక్ మెకానిక్ యూనియన్ బాధ్యులు గురువారం ఆర్థిక సాయం అందించారు. రాము పాతికేళ్లుగా బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 3న రాత్రి పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా మరో వాహనం వెనుకనుంచి ఢీకొనడంతో అతడి గూడ విరిగింది. సభ్యులందరూ యూనియన్ అధ్యక్షుడు వంగాల కొండలరావు ఆధ్వర్యంలో గురువారం రామును పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి : సీపీఐ

సత్తుపల్లి, డిసెంబర్ 14 : పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం మూడు రోజులుగా చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

తల్లాడ, డిసెంబర్ 14 : తల్లాడలో కొలువై ఉన్న మహాగణపతి సుబ్రహ్మణేశ్వర స్వామి మందిర నాల్గో వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గురువారం తెలిపారు. స్వామివారికి 108 కేజీల విభూదితో మహా కుంభాభిషేకం, విశేష ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించనున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 14 : ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బేతుపల్లి గ్రామానికి చెందిన వగ్వాల చెన్నారావు (36) కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తండ్రి, కొడుకుల ఆత్మహత్యాయత్నం

పెనుబల్లి, డిసెంబర్ 14 : వీ.ఎం. బంజర శివారు సోమ్లానాయక్‌తండాలో తండ్రి, కొడుకులు భూవివాదంలో ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన ప్రకారం అదేగ్రామానికి చెందిన బానోత్ మీటు, కొడుకు కృష్ణ వారికి సంబంధించిన వ్యవసాయ భూమి ఎన్ఎస్పీ కాలువ పక్కన ఉంది. భూమి సమీప స్థలంలో కొంతమంది వ్యక్తులు ఆలయ నిర్మాణానికి ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తామని తెలపడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కుమారుడు కృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో కల్లూరు ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పోలీసులను సంప్రదించగా తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కల్లూరు బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భీమిరెడ్డి ధనలక్ష్మి**, భర్త : **విష్ణువర్ధన్ రెడ్డి**, వయస్సు : 26 సం॥లు, వృత్తి : ప్రైవేటు ఉద్యోగి, నివాసం : ఇ.నెం. 7-129/1, మేడిశెట్టివారి పాలెం అడ్డ రోడ్డు, రామగోవిందాపురం గ్రామ పంచాయితీ, సత్తుపల్లి మం॥, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇమ్మటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్ మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాఖా, రామగోవిందాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని, బేతుపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా మేడిశెట్టివారిపాలెం అడ్డ రోడ్ గ్రామంలో ఉన్న భాళీ నివేశన స్థల సర్వే నెం. 36/2/1/2 మింజుమలె 447 చ॥గ॥లు స్థలమునకు సరియగు 373.74 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. : 750/2023** గల భాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : వీరపనేని రాంబాబు గారి స్థలం, ఆస్తి కొలత : 51.6అడుగులు, **దక్షిణం** : 12 అడుగుల వెడల్పు గల స్వంత దారి, ఆస్తి కొలత : 78 అడుగులు, **పడమర** : యలపతిరెడ్డి గోవిందమ్మ గారి స్థలం, ఆస్తి కొలత: 51.6 అడుగులు, **ఉత్తరం** : లేళ్ళ లోహిత్‌రెడ్డి గారి స్థలం, ఆస్తి కొలత : 78 అడుగులు.

పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటమని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.